


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

10 సోమవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## ప్రపంచ ఆదివాసి దినోత్సవం జెండా ఆవిష్కరణ



**విఆర్ పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా చిన్నమటపల్లి గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు పండా రత్తయ్య సోడే తమ్మయ్య ప్రపంచ ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి పండా రత్తయ్య మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పరిరక్షణతో పాటు విద్య వైద్యం ఉపాధి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదివాసి ప్రజల సంక్షేమం అభ్యున్నతికి టిడిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రతకోసం, జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం చేయాలి

- **ఐ.జే.యు. డిమాండ్!**
- **అక్టోబర్ 2 న జాతీయ కోర్కెలదినం!**






**బెంగళూరు-ఆగస్ట్ 9( సత్య నిష్ట)**

జర్నలిస్టుల భద్రతకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని చేయాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. బెంగళూరులో రెండురోజులపాటు జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం సాయంత్రం ముగిసింది. సమావేశానికి ఐ.జే.యు. జాతీయ అధ్యక్షుడు బల్విందర్ సింగ్ జమ్మూ అధ్యక్షత వహించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు, చట్టపరమైన దాడులు, హింస, పెరిగిపోవడం, వార్తావనరుల గోప్యతకు అవసరమైన చట్టాలు లేకపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో భారతదేశంలో జర్నలిస్టుల, మీడియా సంస్థల భద్రతకు ఒక ప్రత్యేక బలమైన చట్టం చేయాల్సిన అవసరం ఉందని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఆమోదించిన ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది. ఐ.జే.యు. పూర్వాధ్యక్షుడు , తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ దేశంలో పత్రికా స్వేచ్ఛ నానాటికి దిగజారి పోవడంపై ఆందోళన వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగం భావప్రకటనా స్వేచ్ఛకు గట్టి హామీ ఇచ్చినప్పటికీ వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించే సమగ్ర చట్టం లేకపోవడం వల్లనే బెదిరింపులు, దాడులు పెరిగిపోతున్నాయని, కొన్ని రాష్ట్రాల్లో జర్నలిస్టుల భద్రతకు ఇప్పటికే ప్రత్యేక చట్టాలు వచ్చినప్పటికీ , అవి అవసరానికి తగినవిధంగా లేవని ఆ తీర్మానం పేర్కొన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార పౌరసంబంధాల బడ్జెట్ ను, వివిధ శాఖలు జారీచేసే ప్రకటనలను అనుకూల ప్రచారం కోసం ఆయుధాలుగా వినియోగించడాన్ని ఆ తీర్మానం ఖండించింది. 1955, 1958 సంవత్సరాల నాటి రెండు వర్కింగు జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసిన నేపథ్యంలో వర్కింగు జర్నలిస్టులకు వృత్తి భద్రత, వేతనభద్రత , మెరుగైన పనిపరిస్తితులు కల్పించేందుకు వీలుగా ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని ఐ.జే.యు. మరో తీర్మానంలో డిమాండ్ చేసింది. వివిధ మీడియా సంస్థలలో కొనసాగుతున్న ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయో పరిమితిని 58 నుండి 60 సంవత్సరాలకు పెంచాలని ఐ.జే.యు. సమావేశం ఆమోదించిన మరో తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఐ.జే.యు. సెక్రెటరీ జనరల్ డి. సోమసుందర్ , దేశంలో మీడియా స్థితిగతులపై, గత నాలుగు నెలల్లో యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై పదిహేను రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర యూనియన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, దాదాపు ఇరవై మందికి పైగా జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు.

ఐ.జే.యు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్. ఎన్.సిన్హా, దేవులపల్లి అమర్, ఎం.ఎ. మాజిద్ , జాతీయ ఉపాధ్యక్షులు అమర్ మోహన్ ప్రసాద్,

వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శులు డి.ఎస్.ఆర్. సుభాష్, పి.భాస్కర్ రెడ్డి, నరేంద్ర భరద్వాజ్ , కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎం.జానకీ మోహన్, ప్రధాన కార్యదర్శి అంజన్ కుమార్ తదితరులు మాట్లాడారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 వ తేదీన "జర్నలిస్ట్ డిమాండ్స్ డే" ను దేశవ్యాప్తంగా పాటించాలని ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సమావేశం పిలుపు ఇచ్చింది.

నవంబర్ 16 వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వీర్యమైపోయిన ప్రస్తుత పరిస్థితులపై దేశవ్యాప్త చర్చను లేవనెత్తాలని, సమస్యపై అవగాహన పెంచేందుకు , పటిష్టమైన మీడియా కౌన్సిల్ అవసరాన్ని వివరిస్తూ ప్రచారాందోళనా కార్యక్రమాన్ని చేపట్టాలని, జర్నలిస్టులను, పౌర సమాజ ప్రముఖు లను, ప్రజాప్రతినిధులను, న్యాయ నిపుణులను, విద్యావేత్తలను భాగస్వాములను చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు జరపాలని ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సమావేశం పిలుపు ఇచ్చింది.

అక్టోబర్ ఆఖరు వారంలో మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సును హైదరాబాద్ లో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

జాతీయ కార్యవర్గ సమావేశాల ముగింపులో "కర్ణాటక రాజ్య ప్రశస్తి" పురస్కారాల ప్రదానకార్యక్రమాన్ని ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ సమాజంలోని విభిన్న జీవన రంగాలకు చెందిన ప్రముఖులకు ప్రకటించిన "రాజ్య ప్రశస్తి" పురస్కారాలను ఐ.జే.యు. జాతీయ నాయకుల చేతులమీదుగా ప్రదానం చేశారు.

## కోదాడ పట్టణంలోడబల్ బెడ్ రూమ్‌ల, పట్టాల పంపిణీ

- **ఎమ్మెల్యే ఎన్ పద్మావతిరెడ్డి**



**కోదాడ-ఆగస్టు 9 (సత్యానిష్ట)** కోదాడ పెరిక హాస్టల్ భవనంలో పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ బీదరికంలో ఉండి సొంత ఇల్లు కూడా నిర్మించు కోలేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పట్టణానికి అతి సమీపంలో గల బాలాజీ నగర్ లో 560 మంది లబ్ధిదారులకు నిర్మించిన ఇండ్ల ను, కొంత కాలంగా కనీస వసతులు లేకపోవడం తో పంపిణీ ఆలస్యమైందని ఇటీవల త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించా మని లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా ఉందని ఆమె తెలిపారు. గతంలో పట్టాలు పూర్తయిన వారికి పంపిణీ చేశారు. మిగతా వాటిని కూడా త్వరలోనే పంపిణీ చేస్తా మని, అట్టడుగు పేదల జీవన ప్రమాణా లను మరింత మెరుగు పరుస్తా మన్నారు. ఈ యొక్క కార్యక్ర మంలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**విఆర్ పురం-సత్యనిష్ఠ :** విఆర్ పురం మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ప్రతి గ్రామపంచాయతీలో అధికారికంగా జండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదివాసి చట్టాల గౌరవానికి ఇదే నిదర్శనం అని అన్నారు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల అభివృద్ధిపై ఆదివాసి సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి అతిథులుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర నరేష్ కుమార్ సవలం రాజేంద్రప్రసాద్ (ఎన్టీఆర్) బీరకాయ ప్రకాష్ రావు సోడే జోగారావు ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

### బద్దం కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



కోదాడ – ఆగస్టు 9 (సత్యనిష్ఠ), కోదాడలోని బాయ్స్ హైస్కూల్ మైదానంలో బద్దం కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కోదాడ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల వాలీబాల్ పోటీలు ఉత్సాహ భరిత వాతావరణం లో పూర్తయ్యాయి. విజేతగా నిలిచిన పాఠశాలల జట్లకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, ట్రస్ట్ చైర్మన్ బద్దం భద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ?అండర్ -18 విభాగంలో బాలురు, బాలికల రెండు విభాగాల్లోనూ కొమర బంద జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌గా నిలవగా, గణపవరం జట్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ -14 బాలుర విభాగంలో ఎంజెపి (చిలుకూరు) ప్రథమ, చిలుకూరు ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలికల విభాగంలో కొమరబ ంద ప్రథమ, రామాపురం ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. ప్రతిభ చాటిన క్రీడాకారులను ట్రస్ట్ చైర్మన్ బద్దం భద్రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏనుగు ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, వందిరి నాగిరెడ్డి, కౌన్సిలర్ సైదిబాబు, మామిడి రామారావు, పట్టణ ప్రముఖులు వేముల వెంకటేశ్వర్లు, వేనేపల్లి శ్రీనివాసరావు, నామా నరసింహారావు, బడుగుల సైదులు, పంది తిరుపతయ్య, ముస్తఫా, పలువురు ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, చారి, కొండల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకవీడు గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ పల్లి సుజాత




సూర్యాపేట-ఆగస్టు 9 (సత్యనిష్ఠ): పాలకవీడు గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని గ్రామ సర్పంచ్ పల్లి సుజాత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకవీడు మండల కేంద్రమైన గ్రామపంచాయతీలో తనను గ్రామ ప్రజలు గెలిపిం చడం పట్ల తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనను గ్రామ ప్రజలు 14 ఓట్ల మెజార్టీతో గెలిపించారని అన్నారు. గ్రామంలో 8 వార్డులు ఉన్నాయని తాను గ్రామ సర్పంచ్ గా ఇండిపెండెంట్గా గెలిచానని అన్నా రు. గత సంవత్సరం డిసెంబర్ 22న తాను సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశా నని అన్నారు. ప్రతి ఇంటికి తమ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని అన్నారు. సీసీ రోడ్లు కూడా తాను గెలిచిన తర్వాత గ్రామంలో కొన్నిచోట్ల వేయించారని అన్నారు. సర్ ప్రక్రియ కూడా తమ గ్రామంలో 90% పూర్తి అయ్యిం దని అన్నారు. 20 ఇందిరమ్మ ఇల్లు గ్రామానికి మంజూరు అయ్యాయని అన్నారు. రానున్నా కాలంలో గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని అన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలి

**తిరుమలగిరి సాగర్-సత్యనిష్ఠ**

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం లోటు మరియు నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు ఈ సీజన్‌లో పంటల ఎంపిక విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని వ్యవసాయ అధికారి గంట హర్షిత గారు తెలిపారు. ముఖ్యంగా ఈ వానకాలం సీజన్‌లో ప్రాజెక్టు ద్వారా సాగునీటి విడుదల ఉండదు. అందువల్ల కాలువ నీటిపై ఆధారపడి వరి సాగు చేయాలనుకునే రైతులు వరి సాగును పూర్తిగా నివారించాలని సూచించడమైనది. వరి పంటకు పంట కాలంలో ఎక్కువ మొత్తంలో నీరు అవసరం కావడంతో, కాలువ నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో వరి సాగు చేయడం వల్ల పంటకు నీటి ఎద్దడి ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు అందుబాటులో ఉన్న వర్షపాతం మరియు నేలలోని తేమను సద్వినియోగం చేసుకుంటూ తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.



**సాగు చేయదగిన ప్రత్యామ్నాయ పంటలు**

కంది (Red gram) తక్కువ నీటి లభ్యతలోనూ సాగు చేయడానికి అనువైన, కొంతవరకు కరువును తట్టుకోగల పప్పుధాన్య పంట.

పెసర / మినుము తక్కువ కాలంలో కోతకు వచ్చే, తక్కువ నీటి అవసరమున్న పప్పుధాన్య పంటలు.

నువ్వులు:తక్కువ నీటి అవసరంతో వర్షాధార పరిస్థితుల్లో సాగు చేయడానికి అనువైన నూనెగింజ పంట.

రైతులు తమ నేల రకం, అందుబాటులో ఉన్న తేమ, వర్షపాతం పరిస్థితులు మరియు స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటను ఎంపిక చేసుకోవాలి. సరైన వర్షం కురిసి, నేలలో తగినంత తేమ ఉన్న సమయంలో సకాలంలో విత్తుకోవడం ద్వారా పంట స్థాపనను మెరుగుపరచుకోవచ్చు. అదేవిధంగా, ఖచ్చితమైన సాగునీటి లభ్యత లేనప్పుడు వరి నారుమడులు పోయడం లేదా వరి నాట్లు వేయడం చేయవద్దని రైతులకు సూచించడమైనది. కాలువ నీరు విడుదల కాని పరిస్థితుల్లో వరి సాగు చేపట్టడం వల్ల నీటి ఎద్దడి, అధిక సాగు ఖర్చులు మరియు పంట నష్టాలు సంభవించే అవకాశం ఉంది.

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ, అధిక నీటి అవసరమున్న వరికి బదులుగా కంది, పెసర, మినుము మరియు నువ్వుల వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి. దీని ద్వారా అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించడంతో పాటు, పంట నష్టాల ప్రమాదాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని కాపాడుకోవడానికి అవకాశం ఉంటుంది.

రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) / వ్యవసాయ అధికారిని సంప్రదించి, తమకు అనుకూలమైన పంటలు మరియు రకాలకు సంబంధించిన సలహాలు పొందవచ్చును. అన్ని పంటలకు సంబంధించిన విత్తనాలు వ్యవసాయ శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయి. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలు

- **హాజరైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
- **ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ**

**నల్లగొండ-ఆగస్టు 8( సత్యనిష్ఠ) :** ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ సిటీలోని ఉప్పుగూడలో శ్రీ మహంకాళి అమ్మవారికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నూతన పట్టువస్త్రాలు రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా సమర్పించారు .

ఉప్పుగూడ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ , మరియు వేద అర్చకులు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను అందజేసిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " ఉప్పుగూడ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం



ఆనందంగా ఉందన్నారు. గత సంవత్సరం కూడా ఉప్పుగూడ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి వానలు సంవృద్ధిగా పడాలని , ప్రజలను సుభిక్షంగా ఉండేలా చూడాలని వేడుకోవాడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వానలు సంవృద్ధిగా పడాలని , పంటలు పుష్కలంగా పండాలని , రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి దక్కలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా , ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగార్జునసాగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వరుణయాగం



- హాజరుకారుల యాదగిరిగుట్ట కు చెందిన పండితులు,అర్చకులు
- 108 మంది రాష్ట్రం నుండి రుత్వికుల రాక
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే వరుణ యాగం
- హాజరుకానున్న ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

**నలగొండ-ఆగస్టు 8 (సత్య నిష్ఠ) :** ఎల్ నినో కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్నింటిలో చాలా తక్కువ నీరు ఉండడం, వర్షాలు లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలప్రయోజ నార్థం ,ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ నెల 10న నాగార్జునసాగర్ సమీపంలోని కృష్ణా నది ఒడ్డున విజయ విహార్‌లో వరుణ యాగం నేడు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 108 మంది ఋుత్వికులతో రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల అర్చకులు కలిసి ఈ నెల 10న ఉదయం 4 గంటలకు వరుణ యాగం చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. కృష్ణా నది ఒడ్డున చేపడుతున్న ఈ యాగం వల్ల వానలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షతో యాగం నిర్వహిస్తున్నారు.

**ఎల్నీలో ప్రభావంతో రైతుల ఇబ్బందులు**

ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సంవత్సరం వర్షాలు రావడం చాలా ఆలస్యమైందని, అంతేకాక గోదావరి, కృష్ణ నదులలో నీరు చాలా తక్కువగా ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతుల సంక్షేమం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తలపెట్టిన వరుణ యాగం ఈనెల 10 న ఆధ్యాత్మిక కేంద్రంగా వెలిసిన నాగార్జునసాగర్ విజయ్ విహార్ కృష్ణ నది ఒడ్డున నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ యాగం ద్వారా దేవుడు కరుణ చూపించి వర్షాలు కురుస్తాయన్న నమ్మకం ఉందని, దీంతో జలాశయాలు, నదులు,



చెరువులు నిండుకుండలా మారాలన్న ఆశతో ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారమే మంత్రులు ఇతర ప్రముఖులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ వస్తున్నట్లు తెలిపారు. వరుణయాగాన్ని భక్తులు తిలకించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటులు చేస్తున్నారు. ఈ యాగంతో తప్పకుండా దేవుడు కరుణిస్తాడని, రైతులకు మంచి జరుగుతుందని నమ్మకం అనేది ఉన్నది.

**యాగం నిర్వహించే ప్రదేశంలో మౌలిక వసతులు**

యాగం నిర్వహించే ప్రదేశంలో శానిటేషన్, తాగునీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లైటింగ్,బందోబస్తు అన్నిటిని ఏర్పాటు చేయాలని ,ప్రతి అంశానికి ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించామని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం జెండా ఆవిష్కరణ

**విఆర్ పురం-సత్యనిష్ఠ:** పోలవరం జిల్లా చిన్నమటపల్లి గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు పండా రత్తయ్య సోడే తమ్మయ్య ప్రపంచ ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి పండా రత్తయ్య మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పరిరక్షణతో పాటు విద్య వైద్యం ఉపాధి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదివాసి ప్రజల సంక్షేమం అభ్యున్నతికి టిడిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రపం చ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాల ఖిల్లా నల్లగొండ జిల్లాలో బడుగు బలహీన వర్గాల జెండా ఎగరాలి

- **బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు**



**నల్లగొండ-ఆగస్టు 9 సత్యనిష్ఠ:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 56 శాతం ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో ఇంతవరకు ప్రాతినిథ్యం దక్కలేదని, బీసీలలో చైతన్యంతోనే జిల్లాలో బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం సాధ్యమని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జి.యల్.గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీఐఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల హక్కులకై సామాజిక న్యాయ పోరాట సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలులో చేర్చాలని, చట్టసభలైన లోక్ సభ, శాసనసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, తెలంగాణలో స్వతంత్ర కమీషన్ వేసి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పునః సమీక్షించాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చి సమర్థవంతంగా అమలుచేయాలని, బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలుచేయాలని, విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ చట్టంలోని సెక్షన్ 12 (1)(బి) ప్రకారం ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ చట్టం తీసుకువచ్చి అమలుచేయాలని, జాతీయ కులగణనలో ప్రతి కుటుంబానికి ఒక యూనిక్ నెంబర్ ఇవ్వాలని, హైకోర్టు, సుప్రీమ్ కోర్టుతో సహా ఉన్నత న్యాయ వ్యవస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం/రిజర్వేషన్ కల్పించాలని, విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్సుమెంట్స్ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణలో ఖాళీగా ఉన్న సుమారు 1.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, జీవో 55 ను పునరుద్ధరించాలని, ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, విద్య, ప్రభుత్వరంగ సంస్థలు, రాజ్యాంగ సంస్థలు, కమిషన్ లు, కార్పొరేషన్లు తదితర రంగాల్లో, నామినేటెడ్ పోస్టులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని, కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన కోసం, బీసీలను చైతన్యపరుస్తున్నామని, భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం సాధించేదాకా విశ్రమించేది లేదని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక రంగాలలో ప్రాతినిధ్యం కల్పించాలని, జనాభాలో దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ద్వారా చిరంజీవులు గారు రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాలలో చైతన్యం కలిగిస్తున్నారని అన్నారు. మాజీ ఎంఎల్సీ పూల రవీందర్ గారు మాట్లాడుతూ బిసి ఉద్యమము ఎదగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ రాజ్యాధికారం సకల సమస్యలకు పరిష్కారమన్నారు. చెరకు సుధాకర్ బీసీలో ఐక్యత పెరగాలని కోరారు. బీసీఐఎఫ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బీసీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్లు గుండెబోయిన జానయ్య యాదవ్, ఆమంచి అంజయ్య, సుంకరి బిక్షంగౌడ్, చక్రహరి రామరాజు, దుదుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి, చెన్న శ్రీకాంత్, రావిరాల నర్సయ్య, నల్లా సోమమల్లయ్య, కొంపెల్లి భిక్షపతి, ఎం ఏ కరీం, కొన్నె శంకర్ గౌడ్, రాపోలు పరమేష్, పాపని వెంకటరమణ, అయితగోని జనార్ధన్ గౌడ్, శిరందాసు రాందాసు, ముచ్చర్ల ఏడుకొండలు, పంకజ్ యాదవ్, కంది సూర్యనారాయణ, జవ్వాజి వెంకటేశం, మండలి రవికుమార్, ప్రొ.వీరస్వామి, అవ్వారు వేణు, చామకూర రాజు, కె వి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు

**విఆర్ పురం-సత్య నిష్ఠ:** పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్న మట్టపల్లి పంచాయితీ గుండుగూడెం గ్రామంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం జరుపుకున్న గ్రామస్తులు ముందుగా జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీగా బయలుదేరిన గ్రామస్తులు ఈ సభను ఉద్దేశించి ఆదివాసి నాయకులు పిట్టరామారావు కోటజయరాజు మాట్లాడుతూ ఆదివాసులు చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయితున్నాయని అలాగే 3జీవో 1/70 చట్టాలను ప్రభుత్వం పట్టిష్టంగా అమలు చేయాలని ఆదివాసులు తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పీసా కమిటీ సభ్యులు సాయం సత్యనారాయణ పిట్ట టింకు కరుణాకర్ కమిటీ



సభ్యులు కోటం నాగిరెడ్డి సోడి శ్రీను సవలం దుర్గాప్రసాద్ కట్టి రామారావు సోడి వినోద్ కుమార్ సోడి రవి విజయ్ కుమార్ పిట్ట రాముడు మడివి బాలరాజు కోటం పాండురాజు కుంజ రామారావు ఉయిక లక్ష్మణరావు పిట్ట శంకర్ కుంజ రాజు కట్టం రమేష్ అలాగే మహిళా కమిటీ సభ్యులు సోడి మౌనిక పిట్ట కళావతి పిట్ట మౌనిక పిట్ట లక్ష్మి పాయం పాపమ్మ సుబ్బమ్మ కోడి బూబమ్మ మడివి బాయమ్మ మడివి మీనా ఉయిక వెంకటరమణ సోడి శాంతమ్మ ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు పాల్గొన్నారు.